


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 04 మే 2025

పేజీలు 8


### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# అభివృద్ధి పనులకు భూమి పూజ

- పూజ చేసి పనులు ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌళిక వసతుల కల్పన
- రూ.4 కోట్ల వ్యయంతో అదనపు గదుల నిర్మాణం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. వారు కళాశాలకు చేరుకోగానే కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం రూ.4కోట్ల వ్యయంతో కళాశాలలో మౌళిక వసతుల కల్పన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని మంత్రి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె డిగ్రీ కళాశాలను గత ఐదేళ్లుగా పట్టించు కునే నాధుడే లేక విద్యార్థులు అవస్థలు పడ్డారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు కోట్ల వ్యయంతో కనీస మౌళక వసతులు

మిగతా 2లో



భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం



## నివురుగప్పిన నిప్పులా

# నందికొట్కూరు

- మున్సిపల్ ఛైర్మన్‌ను దించేందుకు తెదేపాలోకి మాండ్ర వర్గం అవిశ్వాస అస్త్రం
- క్యాంపుకు తరలిన కౌన్సిలర్లు
- కొనుగోళ్లకు తెరలేపిన రాజకీయాలు
- ఒక్కో కౌన్సిలర్ ధర రూ.5 లక్షలంటూ ప్రచారం
- వేడెక్కిన తెదేపా వర్సెస్ తెదేపా రాజకీయం



బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



మాండ్ర శివానందరెడ్డి

**కర్నూలు/నందికొట్కూరు, మేజర్‌న్యూస్ బ్యూరో :**

ఒకనాడు ఫ్యాక్షన్‌కు కేంద్రమైన నందికొట్కూరు రాజకీయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. నందికొట్కూరు మునిసిపల్ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డిని ఆ పదవి నుండి దించేందుకు తెదేపాలోని మాండ్ర శివానందరెడ్డి వర్గం అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడం సంచలనంగా మారింది. 2024 సాధారణ ఎన్నికల అనంతరం వైసీపీకి చెందిన ఛైర్మన్ సుధాకర్‌రెడ్డిని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అనూహ్యంగా తెదేపాలోకి చేర్చుకున్నారు. తమకెవరికీ కనీస సమాచారం ఇవ్వకుండా సుధాకర్‌రెడ్డిని పార్టీలోకి తీసుకోవడాన్ని మాండ్ర వర్గం వ్యతిరేకించింది. అప్పటి నుండి నందికొట్కూరు మునిసిపల్ రాజకీయాలు మండుతున్నాయి. అవకాశం కోసం ఎదురుచూస్తున్న మాండ్ర, ఎమ్మెల్యే జయసూర్య వర్గం ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. ఈ నెల 8వ తేదీన దీనిపై ఓటింగ్ జరగనుంది. దీంతో నందికొట్కూరు మునిసిపాలిటీలో క్యాంప్ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. నందికొట్కూరు రాజకీయాలు నివురు గప్పిన నిప్పులా మారాయి.

### ఈదురు గాలులకు

# నేల కొరిగిన వరిపంట



వరి పంట నేలకొరిగిన దృశ్యం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో అనేక గ్రామాల్లో వ్యవసాయ బోర్లు బావుల కింద. చెరువులు. తుంగ భద్ర దిగువ కాలువ కింద సాగు చేసిన పంటలు శుక్రవారం రాత్రి భారీ ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు వల్ల వరి పంటలు పూర్తిగా నేల కొరిగి తీవ్రనష్టం వాటిల్లిందని పలువురు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

మిగతా 2లో

### నీట్ పరీక్ష నిర్వహణకు

# పకడ్బందీ భద్రత



మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో 4న ఆదివారం జరిగే నీట్ యూజీ-2025 పరీక్ష నిర్వహణకు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాల మేరకు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 16 పరీక్ష కేంద్రాల వద్ద నీట్ పరీక్షకు 210మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. మొత్తం 4,446మంది విద్యార్థులు హాజరవుతున్నారని మద్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీస్ అధికారిని నియమిస్తామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 136 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. నీట్‌పరీక్షకు వెళ్లే అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు.

### నంద్యాల జిల్లాను

# సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

#### నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నవోదయం 2.0కార్యక్రమం కింద నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో మద్య వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలు- నియంత్రణపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, డీఆర్‌డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, మెడికల్ కళాశాల

మిగతా 2లో



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

# నివురుగప్పిన నిప్పులా నందికొట్కూరు

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థలకు నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో వైకాపా నందికొట్కూరులో విజయకేతనం ఎగురవేసింది. 29 కౌన్సిలర్ స్థానాలకు 28 స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం పార్టీ నుండి కేవలం ఒక్కరే విజయం సాధించారు. 2024 ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నలుగురు మినహా మిగిలిన కౌన్సిలర్లు కొందరు బైరెడ్డి వర్గంలో చేరితే, మరికొందరు మాండ్ర శివానందరెడ్డి వర్గంలో చేరారు. ప్రస్తుతం అంచనా ప్రకారం మాండ్ర శివానందరెడ్డి వైపు 16 మంది కౌన్సిలర్లు ఉన్నట్లు చెబుతున్నారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి వర్గంలో తొమ్మిది మంది కౌన్సిలర్లుండగా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వైపు నలుగురు కౌన్సిలర్లున్నట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యే జయసూర్యకు నందికొట్కూరు మునిసిపాలిటీ లో గౌరవ సభ్యునిగా ఓటు హక్కు ఉంది. అవిశ్వాసంపై ఓటింగ్ కోసం నిర్వహించే ప్రత్యేక సమావేశానికి కోరం చాలా ముఖ్యంగా కనిపిస్తోంది. కనీసం 20 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరైతే తప్ప అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరపడం కుదరదని అంటున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వర్గం సమావేశానికి గైర్హాజరయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. దీంతో రెండు వర్గాలు కౌన్సిలర్లను చీల్చే ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో క్యాంపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. మాండ్ర వర్గం తన కౌన్సిలర్లను క్యాంపుకు పంపించినట్లు వార్తలు వస్తుండగా, బైరెడ్డి వర్గంలోని కొందరు క్యాంపుకు తరలినట్లు తెలుస్తోంది. రెండు ప్రధాన వర్గాలు కౌన్సిలర్ల సంఖ్యను పెంచుకునేందుకు పావులు కదుపుతున్న నేపథ్యంలో కొనుగోళ్లు ప్రారంభమైనట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఒక్కో కౌన్సిలర్‌కు 5లక్షల రూపాయలు ఇచ్చేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

తెలుగుదేశం పార్టీలోని రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఈ పోరు ఎంత దాకా వెళుతుందోనన్నది ఆందోళన నందికొట్కూరులో కనిపిస్తోంది. తెదేపా అధిష్టానం దీనిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదు. అవిశ్వాసం గట్టెక్కించుకుని తన వర్గంలోని జాకిర్‌ను మునిసిపల్ చైర్మన్ చేయాలని మాండ్ర ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోండగా, మధ్యే మార్గంగా తెదేపా బిఫాంపై గెలిచిన భాస్కరరెడ్డిని చైర్మన్‌ను చేయాలని మరికొందరు ప్రతిపాదిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ వ్యవహారం టీకప్పులో తుఫాన్‌లా తేలిపోతుందా? లేక నందికొట్కూరు రాజకీయాల్లో ఉద్రిక్తతను సృష్టిస్తుందా చూడాలి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న మంత్రి బి.సి

(మొదటి పేజీ తరువాయి)

మరమ్మత్తుల కోసం భూమి పూజ చేయడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచ్ఛాతర్ శిక్షా అభియాన్ పథకం కింద 4కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని దీంతో ఫోర్ 6గదులతో జి+1 డిజైన్‌లతో నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కళాశాలలో టాయిలెట్లు ఉన్నప్పటికీ అవి సరపడటం లేదన్నారు. నీటి కొరత కూడా వేధిస్తున్న పరిస్థితి దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు టాయిలెట్ల నిర్మాణం చేపడతామన్నారు. కళాశాల చుట్టూ కాంపౌండ్‌వాల్ లేకపోవడంతో పలుసార్లు దొంగతనాలు జరిగిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో 500మీటర్ల కాంపౌండ్‌వాల్ నిర్మాణం కూడా చేపడతామన్నారు. బిల్డింగ్‌ల పునరుద్ధరణతోపాటు ఫర్నేచర్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కళాశాలలో అభివృద్ధి పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసి సంక్రాంతి నాటికి అభివృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.

# నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రిన్సిపల్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నవోదయం 2.0కార్యక్రమం కింద 129 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది సారా రహిత నంద్యాల జిల్లాగా తీసుకుని వచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. డోన్, బనగానపల్లె, ఆత్మకూరు మండలాల పరిధిలో 19, 19గ్రామాలు ఏ,బీ కేటగిరిగా, మిగిలిన గ్రామాల్లో సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని ఆయా గ్రామాల పరిధిలో సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహ కల్పించాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యసన విముక్తి కేంద్రంను పూర్తి స్థాయి ఏర్పాటు చేసిన మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. వ్యసనపరుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి పురుషుల కోసం 5, స్త్రీల కోసం 5బెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. చికిత్స కోసం నమోదయ్యే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి వైద్యం అందజేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ప్రతినెల 2,4వ శనివారాల్లో మద్యం నివారణపై అవగాహన కల్పించాలన్నారు. నవోదయం కార్యక్రమం కింద అవగాహన కల్పించడం ద్వారా గడ్డిమేకలపల్లి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కలెక్టర్‌కు నివేదించారు. డోన్ మండలంలోని అలెబాద్ తాండాలో పెద్ద ఎత్తున సారా తయారీ చేస్తున్నారని అక్కడి నుంచి సుమారు 10 ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని ఆ తాండాపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.

# ఈదురు గాలులకు నేల కొరిగిన వరిపంట

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా పెద్దకడుబూరు గ్రామంలో తుంగభద్ర దిగువ కాలువ కింద ఉన్న అయకట్టు భూముల్లో రైతులు వరి నాట్లు వేయడం జరిగింది. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు వరి నష్టం మిగిల్చి తమకు నిరాశ మిగిల్చిం దని రైతులు తెలిపారు. అదేవిధంగా చిన్న తుంభళం రాయల చేరువు కింద వెయ్యి ఎకరాల్లో రైతులు వరిపంట సాగు చేశారు. అయితే భారీవర్షాలు ఉరుములు మెరుపుల. ఈదురు గాలులు కారణంగా చేతికొచ్చిన పంట నేలకొరిగి పంట సక్రమంగా దిగుబడి రాక పోవడంతో రైతులు ఆందో ళన చెందుతున్నారు. అలాగే ముచ్చిగేరి కల్లుకుంట. మేకడోనా. రాగిమాన్ దోడ్డి. గంగులపాడు. వంటి గ్రామాలలో వర్షాలు వల్ల పంటలు నష్టపోయినట్లు పలువురు అన్నదాతలు ఆందోళన చెందు తున్నాట్లు వారు తెలిపారు.

# రీసెర్చ్ యాక్టివిటీకే ప్రథమ ప్రాధాన్యం- డాక్టర్ పి.చంద్రశేఖర్



ఉప కులపతి చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్, వైద్యులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వైద్యరంగంలో రీసెర్చ్ యాక్టివిటీకే ప్రథమ ప్రాధాన్యతనిస్తానని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పి చంద్రశేఖర్ అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీని సందర్శనకు విచ్చేసిన డాక్టర్ పి చంద్రశేఖర్‌ను కాలేజీ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, వైద్యులు ఘనస్వాగతం పలికి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు రీసెర్చ్ కార్యక్రమాల్లో అధికంగా కృషి చేస్తే పేద ప్రజలకు ఫలితాలు అందుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలు, టీచింగ్ ఆసుపత్రుల్లో సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని తెలిపారు. తనకు వైద్య విద్యను అందించిన కర్నూలు మెడికల్ కాలేజీ అభివృద్ధికి తప్పకుండ కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను ఒక మోడల్ కాలేజీలుగా తీర్చిదిద్దుతానన్నారు. ఎన్‌టిఆర్ యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ అంటే కేవలం కొన్ని అధికారిక కార్యక్రమాల సందర్శనకే కాకుండ రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను 3నెలల్లో సందర్శించి వర్కింగ్ వైస్ చాన్సెలర్‌గా పని చేస్తానన్నారు. గతంలో కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థిగా కార్డియాలజీ హెచ్‌ఓడిగా, జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా, కాలేజీలో ప్రిన్సిపల్‌గా పనిచేసి ఇదే కాలేజీకి వైస్‌చాన్సెలర్‌గా విజిట్‌గా రావడం సంతోషాన్నిచ్చిందన్నారు. ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ డాక్టర్ చంద్రశేఖర్ మంచి విజన్ ఉన్న వారు అని రాబోయే కాలానికి ఎలాంటి వసతులు, ఎలాంటి బోధన ఉండాలని ముందే గ్రహించి తదనుగుణంగా కార్యచరణకు సిద్ధమవుతారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రీజనల్ ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, వివిధ విభాగాల అధిపతులు, అసిస్టెంట్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ పదవ తరగతి విద్యార్థి మృతి

**-ఆత్మకూరు రోడ్డు ప్రమాదంలో ఐదు కు చేరిన మృతుల సంఖ్య**

**-ఎర్రబాడులో అలుముకున్న విషాదం**



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం సిద్ధాపురం చెరువు దగ్గర శుక్రవారం జరిగి రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య శనివారం ఐదుకు చేరింది. రోడ్డు ప్రమాద ఘటనలో తీవ్రగాయాల పాలై చికిత్స పొందుతూ గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామానికి చెందిన కురువ కుమార్(15) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. దీంతో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య ఐదు చేరింది. వివరాలు ఎర్రబాడు గ్రామానికి చెందిన సునిల్, సునితలు దంపతులు వీరికి ఇద్దరు కుమారులు, సునిల్ బోలోరో వాహనం నడుపుతూ జీవనం సాగించేవాడు. పెద్ద కుమారుడు కురువ కుమార్ సున్నిపెంటలోని గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. అయితే ఇటీవల పరీక్షల పలితాలు వెలువడటంతో ఫలితాలలో కుమార్ 514 మార్కులు సాధించాడు. ఎర్రబాడు గ్రామానికి చెందిన చంద్రమ్మను ఆదోని చెందిన వ్యక్తికి ఇచ్చి గతంలో పెళ్లి చేశారు. చంద్రమ్మ పరిచయం కారణంగా ఎర్రబాడు కు చెందిన సునిల్ బోలోరో వాహనంను శ్రీశైలంకు వెళ్లేందుకు బాడుగకు ఆదోని వారు మాట్లాడుకున్నారు. అయితే సునిల్ తన కుమారడు కుమార్ పదిలో మంచి మార్కులు సాధించాన సందర్భంగా కుమార్‌ను కూడా తన వాహనంలో శ్రీశైలంకు తీసుకువెళ్లాడు. శ్రీశైలం లో దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో శుక్రవారం సద్దాపురం చెరువు దగ్గర జరిగి రోడ్డు ప్రమాదంలో బోలోరో వాహనం అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ సంఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 14 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయాల పాలైన వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎర్రబాడు కు చెందిన కురువ కుమార్ చికిత్స పొంద లతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. కుమార్ మృత దేహంను శనివారం ఎర్రబాడు గ్రామానికి తీసుకువచ్చి దహనసంస్కారాలు చేశారు. పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన తన కుమారుడు కళ ముందే చనిపోవడంతో తలిదండ్రులు రోదిస్తును తీరు చూపరులను కంటతడిపెట్టిస్తుంది.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన

**– డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 182 కేసులు నమోదు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు కర్నూలు రేంజ్ డిఐజి కొయ్య ప్రవీణ్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా సూచనల మేరకు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు పాటించి రహదారి ప్రమాదాలను నివారించాలన్నారు. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత వారం రోజుల్లో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన 27 మంది మైనర్లకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 182 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. సరుకులు రవాణా చేయు వాహనాల్లో ప్రయాణీకులను ఎక్కించుకోకూడదన్నారు. ఆటోల లో పరిమితికి మించి ప్రయాణం చేయడం ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసుస్టేషన్ల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కలిగిస్తున్న పోలీసులు

# ఎలక్ట్రానిక్ షాపులో అగ్ని ప్రమాదం

**రూ.50లక్షలు మేరా ఆస్తినష్టం**

**డోన్, మేజర్‌న్యూస్ః**

పట్టణంలోని కంభాలపాడు సర్కిల్ సమీపంలోని రాఘవేంద్ర ఎలక్ట్రానిక్ షాపులో శనివారం తెల్లవారుజామున 5ః00 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించిన ఘటన చోటుచేసుకుంది. అటుగా వెళ్తున్న స్థానికులు షాపు యజమానికి, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను అదుపుచేయడానికి తీవ్ర ప్రయత్నం చేసి, చివరకు పక్కనే ఉన్న షాపులకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఈ అగ్నిప్రమాదంలో టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసిలు, కూలర్లు, వాషింగ్ మిషన్‌లు వంటి ఆయా ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్నికి బూడిదైపోయాయని, దాదాపు రూ.50లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు షాపు యజమానులు వాపోయారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి

**ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి**




మాట్లాడుతున్న ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ఆ జెండాలోని అంశాలను చదివి వినిపించారు.. వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల మార్కెట్ యార్డ్ లో జొన్న కొను గోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. 300 మంది రైతులు రిజి స్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఇంకా ఎవరైనా రైతులు జొన్న అమ్ముకో కుండా ఉంటే సంబంధిత సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవా లన్నారు. అలాగే కౌలుదారులు కౌలు కార్డుల కోసం పొలం యజ మానితో కౌలుకు ఇస్తున్నానని ధ్రువీకరించి ఇస్తే కౌలు కార్డులు ఇస్తామన్నారు. గత సంవత్సరం 650 మందికి కౌలు కార్డులు ఇచ్చామని ఈ సంవత్సరం 850 వరకు కౌలు కార్డులు ఇచ్చేందుకు టార్గెట్ పెట్టుకున్నామన్నారు. విద్యుత్ ఏయి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ మండలంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం పై గ్రామాల్లోని సర్పంచులకు అవగాహన కల్పించాలని సూచించా రు. ఎంఈఓ శోభా వివేకావతి మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలో మంచి ఫలితాలు సాధించామన్నారు. తమ విద్యార్థులు 597,596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థాయిలో నిలిచారన్నారు. ఎంపీడీవో మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌కి సంబంధించి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గ కేంద్రంలోఎంపీడీవోకార్యాలయంలోనే ఒకకార్యాలయాన్ని ఏర్పాటు చేసి కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆ కమిటీలో చైర్మన్గా ఎమ్మెల్యే, కన్వీనర్ గా ఎంపీడీవో, అలాగే సభ్యులుగా నియోజవర్గం లోని ఎంపీడీవోలు, తాసిల్దారులు, కమిషనర్ ఉంటారన్నారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామాలలో కార్యదర్శులు సర్పంచులు ,ఎంపీటీసీలకు చెప్పకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. అలాంటివి పునరావృత్తంకాకుండా అధికారులు, ప్రజాపతినిధు లు అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపీడీవో,ఈఓఆర్డి, కార్యదర్శులు గ్రామాలలో సమస్యలు లేకుండా పనులు జరిగేటట్లు చూడాలన్నారు. కాగా మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి తమ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జోత్స్న రత్నకుమారి , మండల ఉపాధ్యక్షులు దాదాపీర్, పంచాయతీరాజ్ ఏఈ కమాల్ సాహెబ్, హౌసింగ్ ఏఈ అహ్మద్ భాష, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, ఉపాధి ఏపీవో వెంకటరమణ, వెలుగు అధికారి గోపాల్, అర్బన్ వైద్యులు నరసింహ తో పాటు సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు తప్పనిసరి..జిల్లా వ్యవసాయ అధికారిణి



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండలం కలుగొట్ల గ్రామములో భూసార పరీక్షల ఆవశ్యకత పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని పి ఎల్. వరలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులందరూ భూసార పరీక్షలు చేయించుకోవడానికి మే నెలసరైన సమయమని ఆమె తెలిపారు.భూసార పరీక్షా ఫలితాల అనుగుణంగా ఎరువులు వాడి పంటకు అవసరమైన పోషకాలను అందించాలని తెలియజేశారు.రైతు సోదరులు గ్రామాలలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు.

**కౌలు రైతులకు కౌలు కార్డుల మంజూరు :** కౌలు పై సాగు చేస్తున్న ప్రతి రైతన్నకుఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి కౌలు కార్డుకు నమోదు చేసుకొని కౌలు కార్డులను పొందాలని తెలియజేశారు.కౌలుదారు కార్డులు ఇవ్వడం వల్ల కౌలు రైతులకు భూమిపై ఎటువంటి ఆధిపత్యం ఉండదని కావున భూ యజమానులు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారిణి పిఎల్. వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ కౌలుదార్ కార్డు 11 నెలల కాలపరిమితితో ఉంటుందన్నారు.రాయితీపై పురుగు మందుల పిచికారి యంత్రాలను గౌరవ జిల్లా వ్యవసాయ అధికారి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు.ఆహార మరియు పోషకాహార భద్రత పథకం ద్వారా రైతులకు 50 శాతం రాయితీపై వేపనూనె మరియు పురుగుమందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన్ విజయ్ కుమార్, వెల్దుర్తి వ్యవసాయ అధికారిని అక్బర్ బాషా, ఏఈఓ అజయ్ భార్గవ్, శ్రావణ్ కుమార్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## గాయపడ్డ బాధితులను పరామర్శించిన కలెక్టర్,నాయీబ్రాహ్మణ డైరెక్టర్



బాధితులను పరామర్శిస్తున్న డైరెక్టర్ విజయ కుమార్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆదోని పట్టణ వాసులు శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తుండగా నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్‌లు పరామర్శించారు. పురుషులు, స్త్రీల వార్డులలో చికిత్స పొందుతున్న వారి దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు ధైర్యం చెప్పారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని డైరెక్టర్ హామీ ఇచ్చారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లుతో మాట్లాడుతూ గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూపరింటెండెంట్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈరన్న, సాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి, ఆదోని నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు మునిస్వామి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**పాణ్యం, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దర్మ్మర్ణం చెందినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. వివరాలలోకి వెలితే రాంభూపాల్ రెడ్డి తాండాకు చెందిన శంకర్ నాయక్, మంగిబాయ్ ల కుమారుడు మనోజ్ నాయక్ (26) శనివారం సాయంత్రం రాంభూపాల్ రెడ్డి తాండా నుండి నంద్యాలకు బైక్‌పై వెళ్తుండగా స్థానిక పెట్రోలు బంకు వద్ద ప్రమాదవ శాత్తు బైక్ అదుపు తప్పి అక్కడికక్కడె మృతి చెందిన ట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# వైసీపీ కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి లోని సీనియర్ వైసీపీ సయ్యద్ బాషా అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకు ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సయ్యద్ బాషా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సయ్యద్ భాష మృతి పార్టీకి తీరని లోటని ఆయన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీకి మంచి సేవలు అందించారన్నారు. ఇలాంటి కార్యకర్తలను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. మృతుడు సయ్యద్ బాషా నాలుగేళ్ల క్రితం భార్య చనిపోవడం, ఇప్పుడు సయ్యద్ బాషా మృతి చెందడం నలుగురు పిల్లలు అనాధలుగా మారారని వారికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, పార్టీ ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్ బాషా, ప్రముఖ వ్యాపారవేత్త వైసీపీ నాయకుడు చక్రం సంస్థల అధినేత ముల్లా షబ్బీర్ అహ్మద్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, యువజన సంఘం అధ్యక్షులు వ లీషా గారి షరీఫ్, నాయకులు గౌస్, బబులు, సిద్ధిక్, గేట్ల మాబు, వార్డు సభ్యులు బురానుద్దీన్, పండ్ల వ్యాపారి షేక్షా ఎంపీటీసీ ఫయాజ్, వ్యాపారవేత్త నాయబ్ రసూల్, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# స్కూటరు, ఆటో ఢీ - మహిళా మృతి



మృతి చెందిన కోసిగమ్మ

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఆస్పరి పోలీస్‌స్టేషన్ పరిధిలో స్కూటర్ ఆటో ఢీకొనడంతో మహిళా మృతి చెందిందని ఆస్పరి సిఐ మస్తాన్ వలి తెలిపారు. శనివారం కోసిగి గ్రామానికి చెందిన కోసిగమ్మ(51) కోసిగి నుండి పత్తికొండకు ఆమె బంధువులకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో పరామర్శించి తిరుగు ప్రయాణంలో ఆస్పరి రాజస్థాన్ డాబా వద్ద పత్తికొండ నుంచి ఆటో వస్తుండగా, ఆస్పరి నుండి జాతీయరహదారిపై స్కూటర్ ఢీకొనడంతో ఆటోలోనుంచి కింద పడడంతో మృతి చెందింది. ఈ ప్రమాదంలో బీహార్‌కు చెందిన జాకీర్ తీవ్ర గాయాలై ఆస్పరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, మెరుగైన చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. కోసిగమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# 5న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 5న సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టం)కార్యక్రమం ద్వార ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలు, డివిజనల్ స్థాయిలో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చున్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**- వాల్మీకులంతా ఐక్యమత్యంతో పోరాటం చేయాలి**
**- రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మన్న**



రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట సమితి అధ్యక్షుడు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని పార్లమెంట్లో బోయలను ఎస్టీలుగా గుర్తించే బిల్లును పెట్టాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట సమితి అధ్యక్షుడు లక్ష్మన్న పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమలో 50లక్షల మంది ఓటర్లు వాల్మీకులుగా ఉన్నారని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రితో మాట్లాడి వాల్మీకులను ఎస్టీల్లో చేర్చేందుకు పార్లమెంట్లో బిల్లు పెట్టించాలని తెలిపారు. పార్లమెంట్లో బిల్లు పాస్ అయితే పవన్ కళ్యాణ్‌కు వాల్మీకులంతా రుణపడి ఉంటామన్నారు. ప్రస్తుతం వాల్మీకులు ఆర్థికంగా, ఉద్యోగ పరంగా,రాజకీయ పరంగా చాలా వెనుకబడి ఉన్నారన్నారు. 1956కు ముందు వాల్మీకులు బోయ ఎస్టీల్లో ఉండేవారమన్నారు.

## రాంపల్లిలో విషాదం..వరి గడ్డి వామి పడి బాలుడి మృతి



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలోని బోయ బుచ్చి సరస్వతి, బోయ బుచ్చి రామాంజినేయులు ఏకైక కుమారుడు బుచ్చి రమేష్ 13 సంవత్సరాల వయసు.బుచ్చి రమేష్ బాబు వారి పశువులకు మేత వేసేందుకు వరి గడ్డి వాము తవ్వుతూ ఉండగా అకస్మాత్తుగా వరి గడ్డి వాము రమేష్ మీద పడడంతో అక్కడే కుప్పకూలి పడి పోవడం వలన దాదాపు రెండు గంటల పాటు ఎవరు గమనించక పోవడంతో రమేష్ ఊపిరాడక అక్కడి కక్కడే చనిపోవడంతో రమేష్ తల్లి దండ్రులు సరస్వతి,రామాంజినేయులు వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## మృతి చెందిన బాలుని కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ సమీపంలో గల సచివాలయం సమీపాన నివాసం ఉన్న సయ్యద్ భాష, ఆశా దంపతుల మూడవ కుమారుడు సయ్యద్ మొహిద్దీన్ (4) వీధి దాడిలో మృతి చెందిన కుటుంబానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వం తరపున రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాడు.బేతంచెర్ల మున్సిపల్ కౌన్సిల్ తరపునరూ. 2 లక్షలు నంద్యాల జిల్లా కలెక్టర్ ప్రభుత్వం తరపున రూ. 3 లక్షలు మొత్తం ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తున్నట్లు తెలిపారుఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం, కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**తక్షణ సహాయం రూ.50 వేలు - కమిషనర్ :** ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుంబాని కి శనివారం మునిసిపల్ కమిషనర్ హరి ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి బాసిరున్నిసా బేగం లు కుటుంబాన్ని పరామర్శించి తక్ష ణ సహాయం క్రింద రూ.50 వేలు ఆర్థిక సహాయం అందచేశారు.మిగిలిన మొత్తంత్వరలోనేబ్యాంకులోడిపాజిట్ చేస్తామన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

**కోట్ల చిత్రమ్మ రూ.10 వేలు ఆర్థిక సహాయం :** మృతుని కుటుంబ సభ్యులకు టిడిపి యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ, ఆదేశాల మేరకు కృష్ణ వర్ధన్ రెడ్డి రూ. 10వేలుఆర్థిక సాయం అందజేశారు.

**ముస్లిం మైనార్టీ నాయకుడు రూ.5 వేలు ఆర్థిక సహాయం :** రాష్ట్ర టిడిపి మైనార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ జాకీరుల్లా బేగ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య,పోలూరు రాఘవ రెడ్డి,రవీంద్ర నాయక్,కౌన్సిలర్ అంజి, టైలర్ రాముడులు కుటుంబాన్ని పరామర్శించారు.

## మంత్రి బి.సికి వినతిపత్రం అందించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్లు గత కొన్ని రోజులుగా ఉద్యోగ భద్రత కల్పించాలంటూ స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నారు. శనివారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వినతీపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వార వైద్యసేవలు అందిస్తున్న గత 6 సంవత్సరాలుగా తమకు ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత లేకుండా పోయిందని 7నెలలుగా జీతాలు బకాయిలు పెట్టడం క్లినిక్ అద్దె బకాయిలు వంటి సమస్యలను పరిష్కరించాలని మంత్రి బి.సిని కోరారు. అలాగే ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పని ఆధారిత ప్రోత్సాహకాలు , ఎన్.హెచ్.ఎం ఉద్యోగులతో సమానంగా 23వాతం వేతన సవరణ , ఈపిఎఫ్ఒ పునరుద్ధరణ, ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపు వంటి సమస్యలను వారి తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు మంత్రి బి.సిని కోరారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి బి.సి తెలిపారు. అయినప్పటికీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకె ళ్లి పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.



మంత్రి బి.సికి వినతీపత్రం అందజేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

## ఆదోని అభివృద్ధికి దిశానిర్ధేశంగా కీలక సమావేశం



కౌన్సిలర్లతో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మెన్

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణాభివృద్ధికి సహకరిస్తామని మున్సిపల్ ఛైర్మన్ ముల్లా మహ్మద్ గౌస్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని, ప్రతి విభాగం సమర్థంగా పనిచేయాలన్నారు. అనంతరం వైస్ చైర్మన్ నరసింహులు మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని, ప్రతి కౌన్సిలర్ పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. మౌళిక సదుపాయాల కల్పన, రహదారుల విస్తరణ, శుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలపై సమాలోచనలు జరిపారు. అధికారులు, కౌన్సిలర్లు తమ అభిప్రాయాలు పంచుకుంటూ, సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకునేందుకు కృత నిశ్చయంతో ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, సందీప్‌రెడ్డి, బాలాజీ, ఉస్మాన్, ఇంతియాజ్, చలపతి, వసీం, ఆశోక్, ముంబత్తి స్వామి, మధు, కిశోర్, ఇబ్రహీం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే మా ధ్యేయం - రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ



భూమి పూజ నిర్వహిస్తున్న మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** అభివృద్ధే మా ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్లలో నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వ హాయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కోవెలకుంట్లలో గత 40 ఏళ్ళ క్రితం నిర్మించిన మండల ప్రజాపరిషత్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో నూతన కార్యాలయ నిర్మాణానికి రూ.1.50 కోట్లతో నూతన భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. పాత కార్యాలయం గత 5 ఏళ్ళ నుంచి పూర్తిగా స్లాబ్ దెబ్బతిని వర్షాకాలంలో నీరు లీక్ అవుతుందని, ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులు తమ దృష్టికి తీసుకురావడంతో ఈ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 18 గ్రామాల పంచాయతీల ప్రజలకు సేవలు అందించేందుకు ఈ నూతన కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నిర్మాణ పనులను 6 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఆర్థికంగా సరిగ్గా లేకపోయినప్పటికీ ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గతంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి తమ ప్రభుత్వానికే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వర ప్రసాదరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, మండల ఇంజనీర్ చెంచయ్య, ఈవోపీఆర్డీ ప్రకాష్‌నాయుడు, టీడీపీ నాయకులు గువ్వల సుబ్బారెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, గడ్డం అమర్‌నాథ్‌రెడ్డి, బీవీ ప్రసాద్‌రెడ్డి, పెనుగొండ శేఖర్, జడ్పీటీసీ వెంకటలక్ష్మమ్మ, సర్పంచ్ మెట్ల సరళ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాను శనివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆమె కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో నియోజకవర్గంలోని పలు సమస్యలపై ముఖ్యంగా రైతుల సమస్యలపై ఎమ్మెల్యే అఖిల ప్రియ చర్చించారు.

## ఎరువుల దుకాణాల యజమానులతో సమావేశం



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో మండలం పరిధిలోని అన్ని గ్రామాల విత్తనాలు ఎరువులు పురుగుమందుల డీలర్లతో మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణ యజమానులు ఎరువులు విత్తనాలు లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఎరువుల దుకాణం వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి రైతులతో ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని డీలర్లకు సూచించారు ఓఎల్ఎంఎస్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు డీలర్లు అమ్మిన ప్రతి వస్తువును తప్పనిసరిగా రిజిస్టర్లు నమోదు చేసుకోవాలని సూచించారు .ఈ సమావేశంలో ఎరువుల దుకాణాల యజమానులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు తరగతులు నిర్వహించండి

**ః- జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్**



దండోరా వేయిస్తున్న దృశ్యం

**ఓర్వకల్, మేజర్‌న్యూస్ ః** పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత కొరకు ప్రత్యేక సమ్మర్ తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారి సందర్శించి మాట్లాడుతూ విద్యార్థులకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఆయా సబ్జెక్టుల వారిగా చదివించాలన్నారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, తాగునీరు వసతి కల్పించి సమ్మర్ కోచింగ్ క్లాస్‌లను మానిటర్ చేయాలని ఎంఈఓ ఓంకార్ యాదవ్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. అనంతరం గ్రామంలో దండోరా వేయించారు. ఎంఈఓలు ఓంకార్ యాదవ్, శ్రీధర్‌లు పాల్గొని ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దిలేటి గౌరీ, నందన్ రెడ్డి, సిఆర్‌పిలు రమణ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎండిఎస్ కిట్లు పంపిణీ



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బుక్కాపురం యూనిట్ కలుగొట్ల గ్రామంలో మండల ఇన్చార్జ్ బి. జనార్ధన ఆధ్వర్యంలో కె.పరమేశ్వరుడు యూనిట్ ఇంచార్జ్ పొలంలో 100 కేజీలు ఘనజీవామృతం వేసి, పిఎండిఎస్ విత్తనాలు 32 రకాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకుని0.50 ఎకరంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి చేతుల మీదుగా లైన్స్ షోయింగ్ చేయించడం జరిగింది. డిఏఓ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పీఎండిఎస్ విత్తనాలు కనీసం ఒక ఎకరంలో 13 కిలోలు విత్తనాలు వేసుకొని 42 రోజులు పెరిగిన తర్వాత భూమిలో కలియ దున్నడం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. రైతులకు పిఎండిఎస్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఏక పంటలు వేయకుండా అంతర పంటలు, సరిహద్దు పంటలు, ఎర పంటలు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వేసుకొని రసాయన ఎరువులు మరియు పురుగు మందులు తగ్గించాలని మేడంగారు రైతులకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏడిఏ విజయమోహన్ , వ్యవసాయ అధికారి అక్బర్ భాషా, ఏఈఓ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి ః**



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గొందిపల్లె మాలతి

జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గొందిపల్లె మాలతి శనివారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి నాయకురాలు మాలతిని ఇటీవలనే జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

# 13నుండి రాష్ట్రస్థాయి ఉషూ పోటీలు


లోగోను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఉషూ అసోసియేషన్ ఆద్వర్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో నగరంలోని టిజీ లక్ష్మీ వెంకటేష్ కళ్యాణ మండపం బి క్యాంపులో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, సీనియర్ ఉషూ పోటీలకు సంబంధించిన లోగోను రాజ్యసభ మాజీ సభ్యులు టిజీ వెంకటేష్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను నిరూపించే వాటిలో కర్నూలు జిల్లా ముందుంటుందని అందులో భాగంగా ఈ నెల 13, 14వ తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు తమవంతు సహకారాలు ఉంటాయని తెలియజేశారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పోటీలు టీజీవి టీజీబీ స్పోర్ట్స్ ఆద్వర్యలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం అసోసియేషన్ కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా తైక్వాండో సంఘం ప్రతినిధులు సతీష్ కుమార్, వీరేష్, బాబు మాస్టర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

**– జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్**


జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి ఉందని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో 30వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటి వరకు 5వేల మెట్రిక్ టన్నులు జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తరువాతనే జొన్నలు అన్‌లోడింగ్‌కు తీసుకుని వచ్చేలా రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్‌బుక్, పొలం పాస్‌బుక్‌ను ఖచ్చితంగా తీసుకుని రావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెఈస్ వారికి ఇచ్చి ఆన్‌లైన్ ట్రక్ షీట్ జనరేట్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# గురురాజా విద్యార్థి నర్సిరెడ్డిని అభినందించిన కలెక్టర్


విద్యార్థి నర్సిరెడ్డిని అభినందిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి నర్సిరెడ్డిని జిల్లా కలెక్టర్ రాజకుమారి 2025 పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో స్టేట్ ర్యాంక్ సాధించి నంద్యాల జిల్లాలో టాపర్‌గా నిలవడంతో ఘనంగా సన్మానించినట్లు పాఠశాల డైరెక్టర్ షావల్‌రెడ్డి తెలిపారు. టాపర్‌గా నిలిచిన విద్యార్థి నర్సిరెడ్డిని రాజకుమారి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి ఘనేంగా సత్కరించారు. 597మార్కులు సాధించిన నర్సిరెడ్డిని కలెక్టర్ సమావేశ భవనంలో సత్కరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదిలో సాధించిన ఫలితాలను పూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరెన్నో ర్యాంకులు సాధించాలని చెప్పారు. రాషస్థాయి మార్కులు సాధించేందుకు కృషి చేసిన శ్రీగురురాజ పాఠశాల డైరెక్టర షావలిరెడ్డిని అభినందించారు.

# నిధులు మంజూరైనా రోడ్లపై లైట్లు, ప్రమాద సూచికలు కనిపించవు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రానికి ముఖ ద్వారమైన కోడుమూరు రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని, లైట్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు భయపడుతూ ప్రయాణిస్తున్నారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, శివారు కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు అనంత లక్ష్మన్న, మల్లికార్జున, సూర్యశేఖర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణ పౌరసంక్షేమ సంఘం ప్రతినిధి బృందం స్థానిక కాలనీల ప్రతినిధులతో కలిసి కోడుమూరు రోడ్డుపై నిరసన చేపట్టారు. మెకానిక్ వృత్తిపై జీవించే ఒక యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురై మరణించి నెలరోజులు గడుస్తున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. రూ. 10కోట్లకు పైగా నిధులు మంజూరైనా లైట్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రమాద సూచికలు, స్పీడ్‌బ్రేకర్లు వేసి ప్రమాదాలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బోగేశ్వరరెడ్డి, పీటర్, రాబట్టు, రాముడు, రామన్న అన్వర్ బాష తదితరులు పాల్గొన్నారు.




# నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

**– ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని ప్రముఖ్య పుణ్యక్షేత్రమైన అహోబిలంలో అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూములు కబ్జా చేశారని కొందరు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అహోబిలం క్షేత్రంలో సత్రాలను అక్రమంగా నిర్మించారని, ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపట్టారని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మీ నాయకులే అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని, అమృతవల్లి లాడ్జికి అనుమతి ఇచ్చింది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. ఇటీవల అధికారులతో అహోబిలంలో సమావేశం ఏర్పాటు చేశానని అనుమతులు లేకుండా నిర్మించుకున్న వారికి నోటీసులు కూడా ఇచ్చామన్నారు. గత ప్రభుత్వంలో ఇస్తే తెలుగుదేశం నాయకులు చేశారని చెప్పడం మంచిది కాదన్నారు. పంచాయతీ అధికారులను ప్రశ్నించగా అవి అక్రమ కట్టడాలని వారికి నోటీసులు ఇచ్చారన్నారు. అన్ని అక్రమాలకు తెరలేపింది వైసీపీ ప్రభుత్వంలోని వారే అన్నారు. వాస్తవాలు మాట్లాడాలని అవాస్తవాలు మాట్లాడకూడదని అన్నారు. ఈసమావేశంలో కృపాకర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రంగాపురం గ్రామంలో త్రాగునీటికి కటకట

**త్రాగునీటి కోసం వ్యవసాయ బోర్లు , బావుల వద్దకు పరుగులు తీస్తున్న జనం**
**పట్టించుకోని రక్షితనీటి అధికారులు, పంచాయతీ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి**
**నీటి సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్తుల వినతి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి వారానికి ఒకటి రెండు రోజుల్లో మాత్రం త్రాగునీరు సరఫరా అవుతోందని, మిగితా రోజుల్లో త్రాగునీరు సరఫరా కావడం లేదని, దీంతో గ్రామంలో త్రాగునీటికి కటకట ఏర్పడిందని త్రాగునీటి సమస్యతో గ్రామస్తులు అల్లాడుతున్నారని,చేసేదిమి లేక త్రాగునీటి కోసం వ్యవసాయ బోర్లు బావుల వద్దకు జనం పరుగులు తీస్తున్నారని రంగాపురం గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో రక్షిత మంచినీటి పథకాలు నీరుగారిపోతున్న అటుగ్రామా పంచాయతీసర్పంచ్‌గాని ఇటు పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామీణా నీటిసరఫరా విభాగం అధికారులు ఏమాత్రము స్పందించడం లేదని గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రజలు దాహార్తిని తీర్చేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు వెచ్చించి నీటి గుమ్మిలు ఏర్పాటు చేసి పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి ఉంది. కాని నీటి గుమ్మిల్లోకి చుక్కా నీరు రావడం లేదని. అలాగే పలు చోట్ల చేతి పంపులు బోర్లు చెడిపోయి తుప్పు పడుతున్నాయి. కాని చాలా రోజుల నుంచి అవి మరమ్మత్తులకు నోచుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల చేతి పంపు బోర్లులో వచ్చే త్రాగడానికి నీరు రుచికరంగా లేక పోవడంతో ఆ నీటిని త్రాగలేక కేవలం పశువులకు మాత్రం త్రాగడానికి. గుడ్డలు ఉతుక్కోవడానికి మాత్రమే పనికి వస్తున్నాయి.. తప్పా త్రాగడానికి ఏమాత్రం పనికి రావడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు.బోర్ల నీరు త్రాగితే ఒళ్ళంత దురద నొప్పులు రావడం వల్ల ఆ నీటిని త్రాగలేక పోతున్నామనిగ్రామస్తులు తెలిపారు. అలాగే పెసలబండారక్షిత మంచినీటి పథకం కింద తమ గ్రామానికి సరఫరా అవుతున్న త్రాగునీరు క్లోరినేషన్ చేయకపోవడమో లేక యధావిధిగా నీరు సరఫరా చేయడం వలన ఏమోకాని ఆ నీరు త్రాగితే దుర్వాసన వెదజల్లుతోందని ఆఊరి జనం అంటున్నారు. అసలే ఎండకాలం త్రాగడానికి నీరు లేకపోవడంతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా గ్రామీణానీటి సరఫరా విభాగం అధికారులు స్పందించి తాగునీటిని క్లోరినేషన్ చేయించి తమ గ్రామానికి వారానికి ఒక రోజు విడిచి మరోక రోజు తాగునీటిని సరఫరా చేయాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరారు.

# శ్రీ మూల పెద్దమ్మ తల్లి జాతరను విజయవంతం చేద్దాం

**-అధికారులతో సమావేశం లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డబ్యూ గోవిందిన్నె లో జూన్ నెల. 8.9.10.లలో జరిగే శ్రీ మూలపెద్దమ్మ తల్లి జాతరను విజయవంతం చేద్దామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అధికారులకుసూచించారు. శనివారంమండలకేంద్రమైన దొర్నిపాడు వెలుగు ఆఫీస్ నందు మండల స్థాయి అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిల ప్రియ మాట్లాడుతూ శ్రీ మూలపెద్దమ్మ తల్లి జాతరనుఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం కోసమే ఈ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. అని ఆమె అన్నారుముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, ఆర్డీఓ విశ్వనాథ్ ను శాలువా పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జాతరకుఆర్ డబ్యూ ఎస్, పంచాయతీ, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆర్టీసీ,వైద్య శాఖపోలీస్ శాఖ, విద్యుత్ శాఖల నుండి కావలసిన సహాయసహకారాలగురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు చాలా రోజుల తర్వాత జాతర నిర్వహించడం జరుగుతుంది అని పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని అందుకు తగినసౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె అన్నారు. ఆర్ డబ్యూ ఎస్ శాఖ నుండి జాతరకు వచ్చే భక్తులకు కావాల్సిన నీటి సౌకర్యం ట్యాంకర్స్ ద్వారాసరఫరా విషయం పంచాయతీ మరియు విద్యుత్ శాఖల వారితో కలసి నీటి కొరత లేకుండా చూడాలని శానిటేషన్ విషయం లోప్రత్యేక శ్రద్ధ వహించాలని అలాగే పార్కింగ్ విషయంలో బందోబస్త్ విషయం గురించి సి ఐ మురలీధర్ రెడ్డి కి సూచించారు గ్రామంలో ఎక్కడ విధి లైట్స్ పని చేయలేదు అనే మాట రాకుండా ప్రతి పోల్ కు లైట్స్ వెలిగేలా చేయాలనీ భక్తులకు ఆళ్లగడ్డ మరియు నంద్యాల కోయిలకుంట్ల నుండి ఆర్టీసీ నుండి మరిన్ని బస్సులు ఏర్పాటు చేయాలనీ అలాగే విద్యాశాఖనుండి ఒక అంబులెన్సు. 104,వాహనం తో పాటు వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయాలనీ డాక్టర్ నేగలహుసేన్‌కు సూచించారు అనంతరం ఆర్‌డిఓవిశ్వనాధ్‌మాట్లాడుతూఅన్ని శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలనీ అందరం కలసి కట్టు గా పెద్దమ్మ జాతరను విజయవంతం చేద్దమని అయన అన్నారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, ఆర్డీఓ విశ్వనాథ్, సి ఐ మురళీదరరెడ్డి, తహసీల్దార్ సుభద్ర, ఎంపిడిఓ సావిత్రి, ఎస్ ఐ సత్యనారాయణ డాక్టర్స్ నేగ ల హుసేన్, రూహుల్ల ఖాన్, ఆర్ డబ్యూ ఎస్ ఏఈ సుమిత్ర, విద్యుత్ అధికారులు ఆర్టీసీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు మధు. నాగార్జున టిడిపి నాయకులు సిద్ది సత్యనారాయణ, వెంకట నాయుడు,రమేష్ నాయుడు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైస్ చాన్సెలర్ చంద్రశేఖర్‌ను సన్మానించిన సాయిప్రదీప్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎన్‌టిఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సెలర్‌గా నియమితులైన డాక్టర్ పి చంద్రశేఖర్‌ను ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పిటి సాయి ప్రదీప్ శనివారం శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# AP TET Paper IIA

## Prevoius Paper (Held on 17/10/2024)

(గత సంచిక తరువాయి.....)

**48. 'దృష్టి' ఈ పదానికి వికృతి**

1. దిస్టి 2. దిష్ట
3. దిట్ట 4. దిష్టె

**49. శార్దూల పద్యానికి సంబంధించని దానిని గుర్తించండి**

1. యతిస్థానం 13వ అక్షరం
2. ప్రాసయతి వేయవచ్చును
3. మొత్తం అక్షరాలు 19
4. ప్రాసనియమం కలదు.

**50. 'మనుషుల గుంపు, ఏనుగు' పదాలు నానార్థాలుగా గల పదం**

1. గ్రావము 2. సమాజం
3. సమితి 4. సమవేతము

**51. 'నీవు పరీక్ష బాగా రాయి' ఈ వాక్యంలో 'నీవు' అనేది**

1. ఉత్తమ పురుష ఏకవచనం
2. ప్రథమ పురుష బహువచనం
3. మధ్యమ పురుష ఏకవచనం
4. మధ్యమపురుష బహువచనం

**52. సంధి జరిగే రెండు పదాలలో పరపదంలోని మొదటి అచ్చును ఇలా అంటారు.**

1. పరస్వరం 2. పూర్వస్వరం
3. పూర్వపదం 4. పరపదం

**53. ఒక వ్యక్తి జీవితంలో సంఘటనల మధ్య సంబంధాన్ని కళాత్మకంగా చిత్రించే ప్రక్రియ**

1. వ్యాసం 2. కథానిక
3. అనువాదం 4. ఆత్మకథ

**54. 'నాన్నకు రాయని ఉత్తరం' కథా సంపుటి వీరి రచన**

1. పొలదుగు సత్యవతి
2. పవని నిర్మల ప్రభావతి
3. పింగళి బాలాదేవి
4. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ

**55. సాందీపుడు గురువు. శ్రీ కృష్ణుడు శిష్యుడు. సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మారిస్తే**

1. సాందీపుడు గురువు కానీ శ్రీకృష్ణుడు శిష్యుడు కాదు.
2. సాందీప శ్రీకృష్ణులు గురుశిష్యులు
3. సాందీపుడు శ్రీకృష్ణుడు శిష్యగురువులు
4. సాందీపుడు గురువు శ్రీకృష్ణుడు శిష్యుడు

**56. 'పెడ చెవిన పెట్టు' జాతీయాన్ని ఈ అర్థంలో ఉపయోగిస్తారు.**

1. చెప్పిన విషయాన్ని గ్రహించడం
2. చెప్పిన విషయాన్ని అర్థం చేసుకోవటం
3. చెప్పిన విషయాన్ని నిర్లక్ష్యం చేయడం
4. చెప్పక పోవటం

**57. 'సుగ్రీవ విజయం'**

1. తొలి నవల 2. తొలి నాటకం
3. తొలి ప్రబంధం 4. తొలి యక్షగానం

**58. 'నాకు తెలుసు' అని వృద్ధుడన్నాడు. ఈ వాక్యానికి పరోక్ష కథనం**

1. నాకు తెలుసని వృద్ధుడనలేదు.
2. అతనికి తెలుసని వృద్ధుడన్నాడు
3. తనకు తెలుసని వృద్ధుడన్నాడు
4. 'తనకు తెలయదని' వృద్ధుడు అన్నాడు.

**59. 'సరభసోత్సాహం' పదంలోని సంధి**

1. యణాదేశసంధి 2. వృద్ధిసంధి
3. గుణసంధి 4. యడాగమసంధి

**60. సజ్జన సాంగత్యం ఎప్పటికీ మంచిదని చెప్పడమే ఉద్దేశంగా గల పాఠం**

1. సందేశం 2. పయనం
3. ధన్యుడు 4. జానపదుని జాబు

**61. క్రింది వానిలో విషయతంత్ర పరీక్షల ప్రయోజనం కానిది?**

1. జవాబు వ్రాయడానికి తక్కువ సమయం పడుతుంది.
2. వ్రాతలో వేగం, శైలి ప్రభావం ఈ పరీక్షలపై ఉంటుంది.
3. ఈ పరీక్షలు విశ్వసనీయత కల్గి ఉంటాయి.
4. ఈ పరీక్ష నిర్వహణ సులభం

**62. ఒక నికష ఇద్దరిచే మూల్యాంకనం చేయబడింది. 2వ మూల్యాంకనంలో ప్రతి విద్యార్థి యొక్క మొదటి గణనకు మూడు గణనలు పెరిగినట్లు కనుగొనబడింది. అయిన ఆ నికషకు ................ కలదు.**

1. సప్రమాణత 2. వస్త్వాశ్రయత
3. విశ్వసనీయత 4. నిర్వహణా సౌలభ్యత

**63. ఈ క్రింది వానిలో ఏవి 'విద్యాప్రణాళికా నిర్మాణ సూత్రాలు'గా పరిగణించబడతాయి?**

ఎ. ప్రయోజన విలువ బి. సన్నాహ విలువ
సి. కఠినతా సూత్రం డి. వ్యాసక్తి సూత్రాలు

1. ఎ,బి,సి 2. బి,సి,డి
3. సి,డి,ఎ 4. ఎ,బి,సి & డి

**64. సాత్విక్ అనే 7వ తరగతి విద్యార్థి 'వృత్తాన్ని గీసాడు'. ఇందులో సాధింపబడిన లక్ష్యం**

1. జ్ఞానం 2. అవగాహన



3. అన్వయం 4. నైపుణ్యం.

**65. 'సంశ్లేషణ పద్ధతి' గుణాలు**

ఎ. సంక్షిప్తం బి. సమాచారాత్మకం
సి. సమస్యల సాధన మందకొడిగా ఉండును.

1. ఎ,సి 2. ఎ,బి
3. బి,సి 4. ఎ,బి,సి

**66. 'పై' విలువ సుమారుగా 3.1416 అని మొదటిసారిగా తెలియజేసిన గణిత శాస్త్రవేత్త**

1. అరిస్టాటిల్ 2. ఆర్యభట్ట
3. యూక్లిడ్ 4. పైథాగరస్

**67. విద్యుత్ ప్రవాహ లీకేజీ వల్ల ఏర్పడే విద్యుత్ షాక్ నుండి మనల్ని రక్షించుకోవటానికి మనం**

1. భవనాలకు ఎర్తింగ్ అమర్చాలి.
2. భవనాలకు తటిద్వాహకాలను అమర్చాలి.
3. భవనాలను ఎత్తులో నిర్మించాలి.
4. భవనాలను విద్యుత్ బంధక పదార్థంతో నిర్మించాలి.

**68. ఒక వస్తువు నిట్టనిలువుగా పైకి కదులు తున్నపుడు దాని త్వరణం మరియు వేగాల మధ్య కోణం**

1. $0^0$ 2. $90^0$
3. $180^0$ 4. $270^0$

**69. పరమాణు సంఖ్య 13గా గల మూలకం యొక్క కెర్నెల్‌లో గల ఎలక్ట్రాన్ల సంఖ్య**

1. 13 2. 12
3. 10 4. 3

**70. లోహాలు, సోడియం హైడ్రాక్సైడ్‌తో చర్య జరిపి ఏర్పరచునది**

1. కార్బన్ మోనాక్సైడ్ వాయువు
2. ఆక్సిజన్ వాయువు
3. కార్బన్ డయాక్సైడ్ వాయువు
4. హైడ్రోజన్ వాయువు

**71. బోర్-బ్యురీ ప్రకారం కర్పరం-ఎన్ లో నింపగలిగే గరిష్ట ఎలక్ట్రాన్ల సంఖ్య**

1. 2 2. 18
3. 8 4. 32

**72. చర్య-ప్రతిచర్య బలాలు**

1. ఒకే వస్తువు పై పనిచేస్తాయి
2. భిన్న వస్తువులపై పనిచేస్తాయి
3. ఒకే దిశలో పనిచేస్తాయి
4. విభిన్న రేఖల వెంబడి పనిచేస్తాయి.

**73. అంతరాళంలో ఒక బిందువు వద్ద ద్రవ్యరాశి, బారానికి సమానమైతే గురుత్వత్వరణం (జి) విలువ**

1. 0 2. 9.8 మీ/సె2
3. అనంతం 4. 1

**74. ధ్వని ప్రకంపనలను గ్రహించే మానవ చెవిలోని భాగం**

1. కాక్లియా 2. స్వరతంత్రులు
3. పిన్నా 4. కర్ణభేరి

**75. వెనెగర్‌కు ఒక చిటికెడు బేకింగ్ సోడా కలిపారు. ఈ చర్యలో వెలువడే వాయువు**

1. కార్బన్ డయాక్సైడ్ 2. కార్బన్ మోనాక్సైడ్
3. హైడ్రోజన్ 4. ఆక్సిజన్

**76. నేలబొగ్గు నుండి తయారు చేయలేని పదార్థం**

1. కోక్ 2. కోల్‌తార్
3. కోల్‌గ్యాస్ 4. పారాఫిన్

**77. ఒక వాహకం యొక్క నిర్దిష్ట వైశాల్యం గుండా నిమిషానికి 30 సిల ఆవేశం చలించిన, దానిలో ప్రవహించే విద్యుత్ ప్రవాహ పరిమాణం**

1. 0.5ఎ 2. 30ఎ
3. 2ఎ 4. 1/30 ఎ

**78. సమబాహు పట్టకములో కనిష్ట విచలన కోణం 40 డిగ్రీలు అయిన పతన కోణం విలువ**

1. 100 డిగ్రీలు 2. 20 డిగ్రీలు
3. 50 డిగ్రీలు 4. 40 డిగ్రీలు

**79. క్రింది వానిలో నిర్జీవ అంశాలను గుర్తించండి.**

ఎ. మొక్కలు బి. నీరు
సి. జంతువులు డి. గాలి.

1. ఎ,బి 2. బి,సి
3. బి,డి 4. ఎ,సి

**80. విటమిన్ డి లభించే వనరులు**

ఎ. వెన్న బి. గుడ్లు
సి. గోధుమ డి. చిక్కుడు

1. ఎ మరియు బి 2. బి మరియు డి
3. ఎ మరియు సి 4. సి మరియు డి

**81. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2005-2015 కాలాన్ని దీనిపై కార్యచరణకు అంతర్జాతీయ దశాబ్దంగా ప్రకటించింది.**

1. జీవం కోసం జలం
2. ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు 3. జీవ వైవిద్యం
4. సుస్థిరాభివృద్ధి కోసం జలం

**82. పంటకాలపు పండుగలను గుర్తించండి.**

ఎ. హెూళి బి. దీపావళి
సి. ఏరువాక డి. సంక్రాంతి

1. సి మాత్రమే 2. డి మాత్రమే
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, డి

**83. క్రింది వానిని జతపరచండి.**

ఎ. రిసర్పిన్ 1. మత్తుమందు
బి. స్కోపోలమైన్ 2. నాడీ వ్యవస్థ ఉత్తేజ కారకం
సి. పైరిత్రాయిడ్‌లు 3. పాము కాటుకి మందు
డి. కెఫెన్ 4. కీటకనాశనులు

1. ఎ-3, బి-4, సి-1, డి-2
2. ఎ-2, బి-1, సి-3, డి-4
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-2, బి-3, సి-4, డి-1

**84. జనకుల యుగ్మ వికల్పకాలాలలో ఏదో ఒక కారకం యధేచ్ఛగా సంతతికి అందించబడుతుంది. ఇది**

1. బహిర్గతత్వ సూత్రం
2. స్వతంత్ర వ్యూహన సూత్రం
3. ఆర్జిత గుణాల అనువంశికతా సూత్రం
4. పృథక్కరణ సూత్రం

**85. రెండు కణాలను నిర్జీవంగా, కణాంతరావకాశాలు లేకుండా దగ్గరగా మరియు నీరు, గాలి చొర బడకుండా చేయు పదార్థం**

1. సెల్యులోజ్ 2. లిగ్నిన్
3. పెక్టిన్ 4. సూబరిన్

**86. సరికాని వాక్యాన్ని గుర్తించండి**

1. తేనె యొక్క నాణ్యత అందుబాటులోని పచ్చిక బయళ్ళపై ఆధారపడును.
2. ఇండియన్ బీ లకు, ఇతర తేనెటీగల కంటే అధికంగా తేనెను సేకరించే సామర్థ్యం ఉంది.
3. తేనె తుట్టెలు మైనానికి వనరులు.
4. ఇటాలియన్ రకానికి చెందిన ఎపిస్‌మెల్లీఫెరా ను వాణిజ్యపరంగా అధిక తేనె ఉత్పత్తికి వినియోగిస్తారు.

**87. పంచ్‌మర్హి జీవావరణ రిజర్వ్‌లో కల వన్యప్రాణి అభయారణ్యం**

1. మధుమలై అభయారణ్యం
2. బోరి అభయారణ్యం
3. చిన్నార్ అభయారణ్యం
4. గోవింద్ అభయారణ్యం

**88. హార్థిక వలయంలో 'లబ్' శబ్దం దీని వలన ఉత్పత్తి అగును.**

1. దైహిక మరియు పుపుస కవాటాలు తెరుచుకొనుట
2. త్రిపత్ర, ద్విపత్ర కవాటాలు తెరుచుకొనుట.
3. త్రిపత్ర, ద్విపత్ర కవాటాలు మూసుకొనుట.
4. దైహిక మరియు పుపుస కవాటాలు మూసుకొనుట.

**89. ప్రకటన (ఎ) - చలన దశలో సెంట్రోమియర్ చీలి రెండు క్రొమాటిడ్‌లు వేరగును.**

**కారణం (ఆర్) - సెంట్రోమియర్‌లను అంటి ఉన్న కండె తంతువులు సంకోచించి క్రొమాటిడ్లను ధృవాల వైపు లాగును.**

**సరైన ఐచ్ఛికాన్ని ఎన్నుకోండి.**

1. ఎ మరియు ఆర్ రెండూ సత్యం, ఆర్, ఎ కి సరైన వివరణ
2. ఎ మరియు ఆర్ రెండూ సత్యం, ఆర్, ఎ కి సరైన వివరణ కాదు.
3. ఎ సత్యం, ఆర్ అసత్యం
4. ఎ అసత్యం, ఆర్ సత్యం.

**జవాబులు :**

48)1, 49)2, 50)2, 51)3, 52)1, 53)2,
54)3, 55)2, 56)3, 57)4, 58)3, 59)3,
60)3, 61)2, 62)3, 63)4, 64)4, 65)2,
66)2, 67)1, 68)3, 69)3, 70)4, 71)4,
72)2, 73)4, 74)4, 75)1, 76)4, 77)1,
78)3, 79)3, 80)1, 81)1, 82)4, 83)3,
84)4, 85)4, 86)2, 87)2, 88)3, 89)1

DSC
APPSC, TGPSC
ప్రత్యేకం

# కరెంట్ అఫైర్స్ నవంబర్ 2024

(గత సంచిక తరువాయి....)

**26 ఇటీవల మరణించినటువంటి ప్రముఖ నవలా రచయిత దీరా సౌందర రాజన్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
1. కేరళ 2. తమిళనాడు
3. ఆంధ్రప్రదేశ్ 4. ఒడిశా

**27. ఈ క్రింది అంశాలను పరిశీలించండి?**
1. WTA ఫైనల్స్ లో అమెరికా టెన్నిస్ స్టార్ కోకో గాఫ్ తొలిసారిగా ఛాంపియన్ గా అవతరించారు .
2. ప్రపంచ ఏడో ర్యాంకర్ చైనా రైజింగ్ స్టార్ కిన్ వెన్ జెంగ్ పై చిరస్మరణీయ విజయం అందుకున్నారు
3. 2013 లో సెరన్ విలియమ్స్ తర్వాత WTA ఫైనల్స్ లో విజయం సాధించిన అమెరికా ప్లేయర్ గా గుర్తింపు పొందారు.
1. 1,2 మాత్రమే సరైనవి 2. 2,3 మాత్రమే సరైనవి
3. 1,3 మాత్రమే సరైనవి 4. పైవన్నీ సరైనవి

**28. మహిళ T20 లో ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పిన బీ లిజెల్ లి ఏ దేశానికి చెందిన క్రీడాకారిణి?**
1. ఆస్ట్రేలియా 2. న్యూజిలాండ్
3. సౌత్ ఆఫ్రికా 4. ఇంగ్లాండ్

**29. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా తలసరి ఆదాయానికి సంబంధించి ఈ క్రింది వాటిలో చిట్టచివరిగా ఉన్నటువంటి జిల్లాలు ఏవి?**
1. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా
2. పల్నాడు,నంద్యాల, విజయనగరం
3. విశాఖపట్నం,కృష్ణ, అనంతపురం
4. గుంటూరు,అన్నమయ్య, అంబేద్కర్ కోనసీమ

**30. 2023-24 లో దేశ జిడిపిలో మొదటి రెండు స్థానాలు మరియు చివరి రెండు స్థానాలలో ఉన్న రాష్ట్రాల జాబితా సరైన వరుస క్రమం గుర్తించండి?**
1. మహారాష్ట్ర, తమిళనాడు & ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్
2. ఉత్తర్ ప్రదేశ్, తమిళనాడు & తెలంగాణ, మధ్య ప్రదేశ్
3. కర్ణాటక, మహారాష్ట్ర & రాజస్థాన్, తెలంగాణ
4. గుజరాత్, పశ్చిమ బెంగాల్ & ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్

**31. దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి ఐదేళ్లలో కుళాయి ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ పథకం ను ఎప్పుడు ప్రారంభించింది?**
1. 2019 మార్చి 22 2. 2019 జూన్ 5
3. 2019 ఆగష్టు 15 4. 2019 నవంబర్ 25

**32. కేంద్ర పర్యావరణ అటవి మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2019-24 మధ్య ఏనుగుల కారణంగా మరణించిన మనుషుల సంఖ్య?**
1. 2,829 2. 3,249
3. 4, 789 4. 2,928

**33. కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2019-24 మధ్య ఏనుగుల దాడిలో మరణించినటువంటి మనుషుల సంఖ్య ఎక్కువగా ఈ రాష్ట్రాలలో నమోదు కావడం జరిగింది?**
1. ఒడిశా, అస్సాం, తమిళనాడు
2. ఒడిశా, అస్సాం, కర్ణాటక
3.కేరళ, జార్ఖండ్, చత్తీస్గడ్
4. కర్ణాటక,తమిళనాడు, పశ్చిమ బెంగాల్

**34. ఇటీవల ప్రతిష్టాత్మక టాస్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డుకి ఎంపికైన మొక్కజొన్న శాస్త్రవేత్త బొడ్డుపల్లి మారుతి ప్రసన్న ఆంధ్రప్రదేశ్ లో ఈ జిల్లాకు చెందినవారు?**
1. పార్వతిపురం మన్యం జిల్లా
2. విశాఖపట్నం జిల్లా
3. గుంటూరు జిల్లా 4. బాపట్ల జిల్లా

**35. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
1. Cop-29 వ సదస్సు అజర్ బైజాన్ రాజధాని బాకు వేదికగా నవంబర్ 12 న ప్రారంభించడం జరిగింది
2. ఈ సదస్సుకు మన దేశం తరఫున 19 మంది సభ్యుల బృందం పాల్గొంటుంది. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి ఉపేందర్ యాదవ్, ఆ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ బృందానికి నేతృత్వం వహిస్తారు
3. కాప్ సదస్సుకు ఆఫ్ఘనిస్తాన్ తన ప్రతినిధులను పంపటం ఇదే తొలిసారి (ఆఫ్ఘనిస్తాన్‌లో 2022లో తాలిబన్‌లు పాలన పగ్గాలను అందుకు న్నారు.)
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1,2,3 సరైనవి 4. 1,2 సరికానివి




**36. 2015 లో జరిగిన కాప్ -21 సదస్సు సందర్భంగా ఎన్ని దేశాల మధ్య పారిస్ ఒప్పందం జరిగింది?**
1. 190 2. 193
3. 196 4. 192

**37. అఖిల భారత విద్యా సర్వే నివేదిక ప్రకారం నేడు దేశంలో గల మొత్తం వర్సిటీల సంఖ్య?**
1. 1043 2. 1430
3. 1340 4. 1034

**38. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తారు. అయితే 1958 నుంచి ఇప్పటివరకు ఎంతమంది కేంద్ర విద్యా శాఖ మంత్రులుగా వ్యవహరించారు?**
1. 27 2. 29
3. 31 4. 32

**39.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి సమగ్ర సుస్థిర నగర అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో ఎన్ని వేల కోట్లతో చేపడుతున్న పనులకు ప్రపంచ బ్యాంకు, ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు కలిసి సుమారు ఎన్ని కోట్లు రుణంగా ఇవ్వనున్నాయి?**
1. రూ. 15,000 కోట్లు 2. రూ. 13,500 కోట్లు
3. రూ. 14,500 కోట్లు 4. రూ. 12,500 కోట్లు

**40. పాఠశాల స్థాయి విద్యార్థులు పాఠ్యాంశాలను మరింత సులభంగా నేర్చుకునేందుకు వీలుగా టెక్ బుక్ ను అందుబాటులోకి తెచ్చినట్లు లీడ్ గ్రూప్ ప్రకటించింది. దీనికి ప్రస్తుతం సీఈఓ గా ఎవరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు?**
1. క్రిస్టియన్ లిండార్న్ 2. సుమిత్ మెహతా
3. ఉత్సా లిండార్న్ 4. ఎవరు కాదు

**41. ఐరోపా వాతావరణ సంస్థ కోపర్నికస్ నివేదిక ప్రకారం 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదు కావచ్చని పేర్కొంది. అయితే 2023లో అత్యంత వేడి నెలగా ఏ నెల నమోదు కావడం జరిగింది?**
1. అక్టోబర్ 2. సెప్టెంబర్
3. మే 4. జూన్

**42. నేషనల్ లీగల్ సర్వీసెస్ డే నీ ఇటీవల ఏ రోజున జరుపుకున్నారు?**
1. 09 నవంబర్ 2. 08 నవంబర్
3. 07 నవంబర్ 4. 06 నవంబర్

**43. ఇటీవల విడుదల చేసిన హేన్లీ పాస్పోర్ట్ ఇండెక్స్ 2024 లో అగ్రస్థానంలో ఉన్న దేశం?**
1. సింగపూర్ 2. జపాన్
3. ఫ్రాన్స్ 4. చైనా

**44. గరుడ శక్తి సైనిక విన్యాసాలు 9వ ఎడిషన్ నవంబర్ 1 నుంచి 22 వరకు ఎక్కడ జరుగునున్నాయి?**
1. న్యూజిలాండ్ 2. ఇండోనేషియా
3. దుబాయ్ 4. అమెరికా

**45. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం జాతీయంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ రేషియో ఎంత శాతం కలదు?**
1. 66.7% 2. 76.7%
3.56.7% 4. 64.7%

**46. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?**
1. 2022 2. 2023
3. 2024 4. 2021

**47.వరల్డ్ హెరిటేజ్ సైట్లు అత్యధికంగా ఉన్న టాప్ -10 దేశాలు లో మొదటి మూడు స్థానాలు మరియు చివరి రెండు స్థానాలలో ఉన్న దేశాల జాబితాను గుర్తించండి?**
1. చైనా, ఇటలీ, జర్మనీ , రష్యా, ఇరాన్
2. ఇటలీ, చైనా, జర్మనీ , ఉత్తర ఐర్లాండ, మెక్సికో
3. ఇటలీ, చైనా, జర్మనీ , రష్యా, ఇరాన్
4. చైనా, ఇటలీ, భారత్ , ఫ్రాన్స్, ఇరాన్

**48. 2024 ఏప్రిల్ జూన్ మధ్య కాలానికి అత్యధిక సౌర విద్యుత్ ఉత్పత్తి చేసిన రాష్ట్రం?**
1. రాజస్థాన్ 2. గుజరాత్
3. కర్ణాటక 4. ఆంధ్రప్రదేశ్

**49. ఇటీవల వార్తల్లో నిలిచిన సౌత్ వెస్ట్ ఎయిర్లైన్స్ ఏ దేశానికి చెందిన ప్రధాన విమానాయాన సంస్థ?**
1. అమెరికా 2. ఆఫ్రికా
3. బ్రిటన్ 4. ఇండియా

**50. క్రింది వాటిలో భారతదేశంలో మొదటి పోలో స్టేడియాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
1. అరుణాచల్ ప్రదేశ్ 2. మేఘలాయ
3. మణిపూర్ 4. లడఖ్

**జవాబులు :**
26)1, 27)3, 28)3, 29)1, 30)1, 31)3, 32)1, 33)2, 34)4, 35)4, 36)3, 37)1, 38)2, 39)2, 40)2, 41)1, 42)1, 43)1, 44)2, 45)1 46)2, 47)3, 48)1, 49)1, 50)4

N.Jagadeesh
Content Writer
V. J. Study Circle



## జి-20 శిఖరాగ్ర సభ - తీర్మానాలు

పశ్చిమాసియా సంక్షోభం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, నిరుద్యోగం, ఆహార, ఇంధన సంక్షోభాల నేపథ్యంలో బ్రెజిల్‌లో రియోడి జనరిలో నిర్వహించిన జి-20 దేశాల శిఖరాగ్ర సభ అనేక తీర్మానాలను చేసింది. అంతర్జాతీయ సహకారం, రాజకీయ చొరవతో సుస్థిరాభివృద్ధి సాధించాలని తీర్మానం చేసింది. రాబోయే ఆరేళ్ళలో పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యాన్ని మూడు రెట్లకు పెంచడం, ఎడారీకరణ నివారించడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టడం, ఉగ్రవాదంపై పోరు తదితర అనేక తీర్మానాలు చేసారు.

ప్రపంచంలో ఘర్షణలు, యుద్ధాల కారణంగా పేదదేశాలు ఆహార, ఇంధన, ఎరువుల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని దీనిని జి-20 పరిష్కరించాలని భారత ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. గత సంవత్సరం భారతదేశంలో నిర్వహించిన జి-20 సదస్సులో 'ఒకే ప్రపంచం-ఒకే కుటుంబం-ఒకే భవిష్యత్తు' నినాదం ఆవశ్యకత ఇంకా ఉందని చెప్పారు.

ఈ సదస్సులో ప్రదాని మోదీతో పాటు అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, సింగపూర్, స్పెయిన్ తదితర దేశాధ్యక్షులతో పాటు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరన్ పాల్గొన్నారు. 2008 జి-20 సమావేశానికి నేటికీ పెద్ద తేడా లేదని ఆకలి, దారిద్ర్యం ప్రపంచ ప్రజలను పీడిస్తున్నాయని బ్రెజిల్ అధ్యక్షుడు పేర్కొన్నారు. దీనిపై పోరాడటానికి ప్రపంచ కూటమి స్థాపించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్‌తో చర్చలు జరిపారు. బ్రిటన్, భారత్ మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిపి) పై అనుమానాలకు తెరదించారు. పరారీలో ఉన్న విజయ్ మాల్యా, నీరవ్ మోడీలను భారత్‌కు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రధాని మోదీ కోరారు. బెల్‌ఫాస్ట్, మాంచెస్టర్ నగరాల్లో నూతన కాన్సులేట్లు తెరవాలని నిర్ణయించారు. గాజాకు మరింత సాయం అందించాలని, ఉక్రయిన్ యుద్ధానికి తెరదించాలని సదస్సు తీర్మానం చేసింది. తీర్మానాలు సరే. అమలు ఎలా అన్నదే సమస్య. యుద్ధం కారణంగా ప్రపంచం అతలాకుతలమవుతోంది. మరి దీని నివారణ ఎలా? అగ్రదేశాలు చిత్తశుద్ధితో కృషి చేయనంతవరకు ఈ సమస్య పరిష్కారం కాదు. విభేదాల కారణంగా సదస్సు చివరలో జరగాల్సిన విలేకరుల సమావేశాన్ని సైతం రద్దు చేసారు. ఉక్రెయిన్‌కు అపార ఆయుధ సామాగ్రి అందించి, రష్యా ప్రభావాన్ని తగ్గించాలనేది అమెరికా ప్రయత్నం. ఓవైపు జి-20 సదస్సు జరుగుతుంటే మరోవైపు తాము ఉక్రెయిన్‌కు అందించిన దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యాపై ప్రయోగానికి అమెరికా అధ్యక్షుడు బైడెన్ అనుమతి ఇచ్చారు. దీనికి ప్రతిగా రష్యా అణు విధానాన్ని పునఃసమీ క్షించింది. ఫలితంగా అణుయుద్ధ ముప్పు ఏర్పడింది. పర్యావరణ పరిరక్షణ జి-20 ప్రధాన ఆశయాలలో ఒకటి. దీనికి నిధుల కొరత తీవ్రంగా ఉంది. శిలాజ ఇంధనాల వినియోగం తగ్గించేందుకు ఎలాంటి స్పష్టమైన ప్రణాళికా లేదు. తీర్మానాలు కేవలం కాగితాలకే పరిమితం అవ్వకుండా కార్యాచరణకు నోచుకోవాలి. అపుడే ఏ కూటమికైనా విలువ ఉంటుంది. లేకపోతే నామమాత్ర సమావేశాలుగా మిగిలిపోతాయి. ఇకనైనా అగ్రదేశాలు సొంత ప్రయోజనాలు కొంత మానుకొని ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలి.

సూర్య



## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి బి.సి దంపతులు



అమ్మవారిని పూజిస్తున్న మంత్రి బి.సి దంపతులు

**బనగానపల్లె రూరల్ మేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామంలో శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మలు పాల్గొన్నారు. యాగంటి పల్లె గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఆయన శనివారంనాడు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేశారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు బండి మౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ చౌడేశ్వరీ



మంత్రి బి.సికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను మంత్రి బి.సి దంపతులు నిర్వహించారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులకు అమ్మవారి తీర్థప్రసాదాలను పురోహితులు అందజేశారు. యాగంటి పల్లె గ్రామ పెద్దలు బి.సి దంపతులను శాల్వతో సత్కరించి అమ్మవారి ప్రతిమను బహుకరించారు.

## పంచాయతీ కార్యాలయం వద్ద హనుమాన్ నగర్ కాలనీవాసులు ఆందోళన





**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం వద్దశనివారంహనుమాన్నగర్ కాలనీవాసులుఆందోళన చేపట్టారు. వివరాల మేరకు పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనిలో శుక్రవారం సాయంత్రం కుక్కల దాడిలో మొహిద్దిన్ అనే బాలుడు మృతి చెందిన విషయం విధితమే. మృతి చెందిన బాలుని బంధువులు, మహిళలు కాలనీవాసులు ముస్లిం సోదరులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సుమారు రెండు గంటల పాటు ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఈ దుర్ఘటన జరిగిందని వాపోయారు. కుక్కల నియంత్రణకు అడ్డుపడుతున్న ప్రభుత్వ ఉద్యోగైన రాజారావుపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ హరిప్రసాద్,చైర్మెన్ సి హెచ్ చలం రెడ్డి మాట్లాడుతూ గతంలో రెండు సార్లు కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగి రాజారావు అనిమల్ ఆక్ట్ క్రింద కోర్టు నుంచి నోటీసులు పంపించడం జరిగిందని అప్పటి నుంచి కుక్కల నియంత్రణ చేయలేకపోయామని అన్నారు. సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడడంతో కమిషనర్ హరిప్రసాద్, సిఐ డి.వెంకటేశ్వరరావు,చైర్మెన్ చలం రెడ్డిలు బాధితులతో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతామని, ప్రభుత్వ అధికారి రాజరావు పై జిల్లా కలెక్టర్ దృషికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ,ప్రజల అభిప్రాయం మేరకు కుక్కల నియంత్రణ చేపట్టి కుక్కలను సుదూర ప్రాంతాలకు తరలిస్తామని హామీ ఇచ్చారు.

## దొంగతనం కేసులో ముద్దాయిలు అరెస్టు

**– రూ.3.90 లక్షల విలువ గల తాళిబొట్టు చైన్ స్వాధీనం**

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** దొంగతనం కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుంచి 40 గ్రాముల బరువుగల రూ.3.90 లక్షల విలువ గల తాళి బొట్టు చైన్ను స్వాదీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ ఎస్ఏ ఇస్మాయిల్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. సీఐ ఇస్మాయిల్ మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ 30న టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో పత్తి పద్మావతి వాకింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్పై వచ్చి కత్తితో బెదిరించి ఆమె మెడలోని 40 గ్రాముల బరువు గల రూ.3.90 లక్షల విలువ గల తాళి బొట్టు చైన్ను ఎత్తుకెళ్ళారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైంది. రాబట్టిన సమాచారం మేరకు ఈ కేసులోని ముద్దాయిలను గుర్తించి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్రాణా ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయం వెనుకల ముద్దాయిలను ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిలు రుద్రవరం మండలం ఎస్సీ కాలనీకి చెందిన ఇటుకల ప్రాసీస్‌బాబు, ఎన్నం రవితేజ, కొమ్ములపాటి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఇస్మాయిల్

చార్లెస్‌లను అరెస్టు చేసి తాళిబొట్టు చైన్ను, టీవీఎస్ మోటార్ సైకిల్, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. త్వరితగతిన కేసును ఛేదించి ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సీఐ ఇస్మాయిల్, సిబ్బంది సుబ్బరాయుడు, మస్తాన్, శ్యామ్‌కుమార్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు ఒంటరిగా వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యులను తోడుగా తీసుకెళ్ళాలని అన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## వైసిపి నాయకులకు సిగ్గు..లజ్జా..ఉందా..!

**ః– కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



మాట్లాడుతున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచేసి 16 నెలలు జైలు జీవితం గడిపి బెయిల్‌పై బయట ఉన్న ఆర్థిక నేరస్థుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన నాయకత్వం కింద పనిచేస్తున్న వైసిపి నాయకులకు సిగ్గు..లజ్జ..ఉందా..అని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సూటిగా ప్రశ్నించారు. శనివారం తెదేపా నగర అధ్యక్షులు, పార్టీ కార్పొరేటర్లతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయం నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కర్నూలు మేయర్ మాట్లాడిన అంశంపై పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, కార్పొరేటర్లు కె పరమేష్, జకీయా అన్సారి, క్రాంతి కుమార్‌లు ఖండించారు. కులం పేరుతో దూషించినందువలనే తాను ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు పెట్టిన విషయాన్ని కార్పొరేటర్ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ అబ్బాస్, బి రామాంజనేయులు, యస్ పామన్న, పి హనుమంతరావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గాలి, వాన భీభత్సం

**ఉయ్యాలవాడ, మేజర్న్యూస్ :** శుక్రవారం రాత్రి మండలంలో విపరీతమైన గాలి, వాన భీభత్సవం సృష్టించింది. ఈ కారణంగా మండల పరిధిలోని చాలా గ్రామాలలో విద్యుత్ స్థంబాలు, పెద్ద వృక్షాలు పడిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. పొలాల్లో ఆరబోసుకున్న మిరప పంట తడవకుండా కాపాడుకోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. అసలే గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతుంటే ఇలా ప్రకృతి కూడా తమపై పగపట్టిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం విద్యుత్ సిబ్బంది 25 స్థంబాల వరకు నిలబెట్టి విద్యుత్ సరఫరాలను, గృహ అవసరాలతో పాటు వ్యవసాయ రంగానికి కూడా పునరుద్ధరించినట్లు ట్రాన్స్‌కో ఏఈ హుసేన్‌బాష తెలిపారు. గ్రామాల్లో, పొలాల్లో కూడా అనేక చోట్ల పెద్ద పెద్ద చెట్లు కూలిపోయాయి. గత 25 సంవత్సరాల క్రితం వరకు ఇంతటి గాలి, వాన చూడలేదని గ్రామస్థులు తెలుపుతున్నారు.



నేలకూలిన చెట్లు

## డ్రైనేజీ సమస్యలపై మంత్రి అధికారులపై ఆగ్రహం



మురుగు కాల్వను పరిశీలిస్తున్న మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్న్యూస్ :** కోవెలకుంట్లలోని వాల్మీకి నగర్, పాండురంగ స్వామి సర్కిల్ పరిధిలో డ్రైనేజీ సమస్యపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవెలకుంట్లలోని పలు మురుగు కాల్వలకు సంబంధించిన వాటిని ఆయన పరిశీలించి కాల్వల్లో చెత్తా, చెదారం నిండి అపరిశుభ్రంగా ఉండటం పట్ల స్థానిక గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి ఈవో ప్రకాశ్‌నాయుడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్వల్లో చెత్తా, చెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం తగదని మంత్రి హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చూడాలని అన్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొని ఉండటం వల్ల ప్రజలు అనారోగ్య పాలు అయ్యే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మురుగు కాల్వల్లో చెత్తా చెదారం పేరుకుపోవడం వల్ల మురుగు నీరు పోయేందుకు అవకాశం లేకపోవడం వల్ల నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. అధికారులు ఇక నుంచి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బెడ్లను ప్రారంభించిన కలెక్టర్

**ః– దాత విజయ కృష్ణారెడ్డిని అభినందించిన కలెక్టర్**

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ ః**
కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కార్డి యాలజీ విభాగంలో 30నూతన బెడ్లను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ప్రారంభించారు. గతంలో కార్డియాలజీ హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్‌గా పనిచేసిన స్వర్గీయ డా. రామకృష్ణారెడ్డి కుమారుడు డా. విజయకృష్ణారెడ్డి రూ.10లక్షల తో కార్డియాలజీ విభాగానికి ఆధునిక సౌకర్యం గల 30బెడ్లను బహూకరించిన సందర్భంగా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పేస్‌మేకర్ వేయించుకున్న రోగులు, సర్జరీలు చేయించుకున్న వారు మరియు గుండె సంబంధిత చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పరామర్శించారు. వారికి జరిగిన ఆపరేషన్, అందుతున్న చికిత్స వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ చంద్రశేఖర్ రోగులకు అందిస్తున్న చికిత్స, అందుతున్న వైద్య సేవల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. తదుపరి కార్డియాలజీ విభాగం క్యాత్‌ల్యాబ్‌లో జరుగుతున్న యాంజియోగ్రామ్ సర్జరీని జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ సర్జరీ చేస్తున్న విధానాన్ని మానిటర్‌లో చూపించి కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ సీతారాములు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

